నేటి దినపత్రిక
సూర్య
18వ సంవత్సరం
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శనివారం,11 జనవరి 2025
8 పేజీలు


# మీ ఇల్లే విద్యుత్ ఉత్పత్తి కేంద్రం

**- పిఎం సూర్య ఘర్ పథకంతో బిల్లులకు చెక్ - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం,మేజర్‌న్యూస్:** విద్యుత్ బిల్లులనుంచి విముక్తి పొందడానికి చక్కని పరిష్కరం ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం అని, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీతో ఇప్పుడు సోలార్ రూఫ్‌టాప్ పథకం సామాన్యులకు సైతం అందుబాటులోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.మీ ఇల్లే విద్యుత్ ఉత్పత్తి కేంద్రం. రోజు రోజుకూ పెరిగిపోతున్న విద్యుత్తు బిల్లుల సమస్యకు పరిష్కారం చూపించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక అద్భుతమైన పథకాన్ని తీసుకొచ్చింది. ఇంటి పైకప్పుపై సోలార్ ప్యానళ్లను ఏర్పాటు చేసుకుని ఉచిత కరెంటు పొందవచ్చు. సుదీర్ఘకాలం ఉచిత విద్యుత్తు పొందడమే కాదు మిగులు విద్యుత్తును విక్రయించి ఆదాయమూ పొందవచ్చన్నారు.

- తరువాయి 2లో..

# ఎంత దానం చేసినా తరిగిపోనిది విద్యాదానం

**- వై.ఎన్.కళాశాల ప్లాటినం జూబ్లీలో ఎంపి పురందరేశ్వరి,మంత్రి 'నిమ్మల',నాయకర్**









**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** శ్రీ వై.యన్.కళాశాల 75 సంవత్సరాలు ప్లాటినం జూబిలీ ఉత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్రభారతీయ జనతాపార్టీ అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురంధేశ్వరి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి, ఉత్సవాలను ప్రారంభించారు. తొలుత ఆమే సంక్రాంతి సంబరాలను ప్రారంభించి, తదుపరి కళాశాల ఆవరణలో సరస్వతీదేవి విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈసభా కార్యక్రమానికి కళాశాల ఉపాధ్యక్షులు పొన్నపల్లి రామారావు అధ్యక్షత వహించారు. కళాశాల సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ డా.చినమిల్లి సత్యనారాయణ రావు స్వాగతోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ యర్రమిల్లి నారాయణ మూర్తి కృషితో ఈకళాశాల 1949లో ప్రాంభమయినదని,ఈకళాశాలకు 12 ఎకరాల భూమి ప్రభుత్వ భూమిని కేటాయించడంతో అప్పటి లా మినిష్టర్ గ్రంధి వెంకట రెడ్డి నాయుడు ఎంతో కృషి చేశారని తెలిపారు. ముఖ్య అతిధి దగ్గుబాటి పురంధీశ్వరి మాట్లాడుతూ, మంచి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించిన కళాశాల యజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంతో మంచి సంకల్పంతో యర్రమిల్లి ఈ కళాశాలను స్థాపించారని తెలిపారు. తరువాత డా.చినమిల్లి సత్యనారాయణరావు

- తరువాయి 2లో..



# కోడి పందాలు నిర్వహించాలంటే భయపడాలి

- జూదం, గుండాటలపై ఉక్కుపాదం
- నిబంధనలు అతిక్రమిస్తే కేసులు
- సిద్ధం చేసిన మైదానాలను ట్రాక్టర్లు, జేసిబిలు ద్వారా తొలగించాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ

**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లాలో ఎక్కడైనా కోడిపందేలు నిర్వహించాలంటే భయపడేలా అధికారుల చర్యలు ఉండాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా, మండల స్థాయి అధికారులు, పోలీసు,ఎక్సైజ్ తదితర శాఖల అధికారులతో స్థానిక కలెక్టరేట్ నుంచి జిల్లా ఎస్పీ కె.పి.ఎస్ కిషోర్‌తో కలిసి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ కోడిపందేలు,జూదం,

- తరువాయి 2లో..

# కోడిపందాల బరులు సిద్ధం ఇక జేబులు గుల్ల

- గుండాట, పేకాట, బిర్యాని సెంటర్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు మద్యం స్టాల్ పెట్టే వారి నుంచి ముందే వసూళ్ళు
- సంక్రాంతి మూడు రోజులు నిర్వాహకులకు డబ్బే డబ్బు



**జీలుగుమిల్లి, మేజర్‌న్యూస్ :** ఖాకీ గెలుస్తుందా? కోడి గెలుస్తుందా ? అంటే చివరకు కోడి నిర్వాహకులనే గెలిపిస్తుందని పలువురు అంటున్నారు. ప్రతి యెడు జరిగినట్టే ఈ ఏడాది సంక్రాంతి పండుగ మూడు రోజులు కోడి పందాలు జరుగుతాయని పందాల రాయుళ్లకు నిర్వాహకులు భరోసా కల్పించేశారు. మండలంలోని తాటాకులగూడెం జీలుగుమిల్లి, కామయ్యపాలెం,రాచన్నగూడెం,అంకన్నగూడెం,పి.రాజ వరం, పి.అంకంపాలెం

- తరువాయి 2లో..





# నేటి నుంచి ఎమ్మెల్యే కప్ సౌత్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు

- 13న ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల ముగింపు వేడుకలు

**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** సంక్రాంతి సంబరాల్లో భాగంగా గత 11 సంవత్సరాలుగా ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఎమ్మెల్యే కప్ సౌత్ స్టేట్ లెవెల్ వాలీబాల్ పోటీలు ఈనెల 11వ తేదీ నుంచి జరుగుతాయని ధర్మారావు ఫౌండేషన్ చైర్మన్, మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లు బి.ఆర్. ఎం వి మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పోటీల వివరాలను ఆయన వెల్లడించారు. బి ఆర్ ఎం వి ఉన్నత పాఠశాల గ్రౌండ్లో మూడు రోజులు పాటు రాత్రి, పగలు ఫ్లడ్ లైటింగ్ లో జరిగే ఈ పోటీలు ఈ ఏడాది ప్రముఖ ఆడిటర్ కలిదిండి రామరాజు పేరిట జరుపుతున్నామన్నారు. ఈ పోటీలను 11వ తేదీ సాయంత్రం 4 గంటలకు జిల్లా కలెక్టర్ సి నాగరాణి, జిల్లా ఎస్పీ అధ్నన్ నయీం ఆస్మి ప్రారంభిస్తారు అన్నారు. సంక్రాంతి సంబరాల ముగింపు వేడుకలు 13వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు జరగనున్నాయని

- తరువాయి 2లో..

# నారా లోకేష్‌తో టిడిపి సీనియర్ నేత 'కాపా' భేటీ



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** నూజివీడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, రావిచర్ల గ్రామసర్పంచ్ కాపా శ్రీనివాస రావు శుక్రవారం ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌తో నియోజకవర్గ సమస్యలపై మంగళగిరి కార్యాలయంలో కలిశారు. నియోజవర్గంలో దీర్ఘకాలికంగా ఉన్న పలు సమస్యలపై చర్చించారు. మంత్రి పార్ధసారథి నూజివీడు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నారని అన్నారు

- తరువాయి 2లో..

# ఎంత దానం చేసినా తరిగిపోనిది విద్యాదానం

మొదటిపేజి తరువాయి

చేసిన కృషి ఈ కళాశాలలో అడుగడుగునా కనబడుతుందని తెలిపారు. ఎంత దానం చేసినా తరిగిపోనిది విద్యాదానం అని తెలిపారు. 'సమాజాన్ని పట్టి పీడిస్తున్న అనేక రుగ్మతలకు పరిష్కారం విద్య' అనే వివేకానంద సూక్తిని ఆమె ఉటంకించారు. ఈ సందర్భంగా ఆమెను కళాశాల యజమాన్యం ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందించారు. ఈ సంధర్భంగా కళాశాల పూర్వ విద్యార్థులు నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మైనారిటీ వ్యవహారాలు) ఎంఎ షరీఫ్,హై కోర్ట్ మాజీ న్యాయమూర్తి జస్టిస్ గ్రంధి భవానీ ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్, గజల్ శ్రీనివాస్ తదితరులు ఈ కళాశాలలో చదివిన రోజులను ఈ సందర్భంగా గుర్తుతెచ్చుకున్నారు. స్థానిక శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ'ఈ కళాశాలలో చదువుకున్న ఎంతోమంది విధ్యార్థులు ఉన్నత స్థానాలలో ఉన్నారని,కళాశాల అభివృద్ధికి అందరూ మరింత కృషి చేయవలసిన అవసరం ఉందని, దానికి తనవంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారు. మరో ముఖ్య అతిథి ,రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి డా.నిమ్మల రామా నాయుడు కళాశాల ఆవరణలోని స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ,'కళాశాల అభివృద్ధిలో డా.చినమిల్లి సత్యనారాయణ రావు కృషిని ఏ భవనాన్ని అడిగినా, ఏ చెట్టుని అడిగినా చెబుతుందని, కళాశాల నాలుగు పర్యాయాలు నాక్ ఏ గ్రేడ్ సాధించడంలో ఆయన దార్శినికత ఉందని,నేను కూడా ఈ కళాశాలలో 1994 నుండి 2005 వరకు జాగ్రఫీ అధ్యాపకునిగా పనిచేశానని అన్నారు. త్వరలో డాక్టర్ నేతృత్వంలో ఈ కళాశాల డీమ్డ్ యూనివర్సిటీ స్థాయికి చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోకళాశాల ఎక్స్ అఫిషియో ఛైర్మన్, ఆర్.డి.ఓ. దాసి రాజు,కళాశాల పాలకవర్గ కోశాధికారి పోలిశెట్టి శ్రీ రఘురామారావు, మాజీ ఉపాధ్యక్షులు జి.వి.కె.రామారావు, ఇతర పాలక వర్గ సభ్యులు, ప్రిన్సిపాల్ డా.చింతపల్లి కనకారావు, పి.జి.డైరెక్టర్ డా. ఎన్.చింతారావు, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పొత్తూరి రామరాజు, బిజెపి నాయకులు పులపర్తి వెంకటేశ్వరరావు, మేకల సతీష్ పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, ప్రముఖులు పాల్గొన్నారు.

## మీ ఇల్లే విద్యుత్ ఉత్పత్తి కేంద్రం

మొదటిపేజి తరువాయి

**సబ్సిడీ ఇలా** -పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా ఒక్కో కిలోవాట్‌కు కేంద్రప్రభుత్వం రూ.30 వేలు స్బిడీ ఇస్తుంది. రెండు కిలో వాట్లకు రూ.60 వేలు, 3 కిలోవాట్లకు అయితే మరో రూ.18 వేలు సబ్సిడీ అందిస్తుంది. అంటే ఇంటిపై 3 కిలోవాట్ల సోలార్ ప్యానళ్లను ఏర్పాటు చేసుకుంటే రూ.1.45 లక్షలు ఖర్చవుతుంది. దీనిపై కేంద్రం రూ.78 వేలు రాయితీ అందిస్తుంది. మిగితా సొమ్మును ఎలాంటి గ్యారంటీ లేకుండానే బ్యాంకు ద్వారా రుణం తీసుకోవచ్చన్నారు.

**- విద్యుత్ బిల్లు ఆదా -** నెలకు 0-150 యూనిట్ల వరకు కరెంట్ వాడుకునే వారికి కేవలం 100 చదరపు అడుగుల విస్తీర్ణంలోనే, 1-2 కిలోవాట్ల సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసుకోవచ్చు. 150-300 యూనిట్ల వరకు అయితే 2-3 కిలోవాట్ల ప్యానళ్లు ఏర్పాటు చేసుకోవచ్చు. అపైన సైతం ఏర్పాటు చేసుకోవచ్చు. అయితే సబ్సిడీ మాత్రం గరిష్టంగా రూ.78 వేలు మాత్రమే వస్తుంది. ఈ స్కీమ్ ద్వారా వచ్చే విద్యుత్తును మీ అవసరం మేరకు వాడుకుని, మిగిలిన కరెంటును నెట్‌మీటరింగ్‌ద్వారాఇతరులకు విక్రయించుకోవచ్చు. డిస్కంకు విక్రయించే విద్యుత్ ప్రతీ యూనిట్‌కు రూ.2.83 పైసలు చెల్లిస్తుందని తెలిపారు.

**- ఏడాదికి రూ.30వేలు ఆదా -** సూర్య ఘర్ అధికారిక వెబ్‌సైట్లో పేర్కొన్న వివరాల ప్రకారం 1 కిలోవాట్‌కు 120 యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. ప్రస్తుత రేట్ల ప్రకారం నెలకు రూ.1000 బిల్లు వస్తుంది.

సోలార్ ప్యానళ్ల ఖర్చు రూ.338 మాత్రమే. అంటే ఏడాదికి రూ.8 వేలు ఆదా అవుతుంది. 240 యూనిట్లు వినియోగిం వారికి నెలకు రూ.2 వేలు బిల్లు వస్తుంది. సోలార్ వ్యవస్థ ద్వారా రూ.333 ఖర్చవుతుంది. 360 యూనిట్లు వినియోగించే వారికి అయితే ఏడాదికి రూ.32 వేలు ఆదా అవుతాయి.దరఖాస్తు విధానం ఇలా పీఎం సూర్య ఘర్ పోర్టల్ pmsuryaghar.gov.inలో రిజిస్టర్ చేసుకోవాలి అని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.

## నేటి నుంచి ఎమ్మెల్యే కప్ సౌత్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు

మొదటిపేజి తరువాయి

మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ సందర్భంగా మన సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా సంక్రాంతి పండుగ చాటి చెప్పేలా వివిధ రకాల పిండి వంటలు, పాటలు, జానపద నృత్యాలు, గంగిరెద్దుల సన్నాయిలు, హరిదాసు కీర్తనలు, భోగి మంటలు, బొమ్మల కొలువు, కోలాటాలు వంటి పల్లె కళారూపాలు ఎన్నో కార్యక్రమాలతో సందడిగా మారుతుంది. వీటితోపాటు సినీ గాయకురాలు మౌళవిక, సినీ గాయకుడు రఘు కుంచే, సినీ నటులు ప్రదీప్, జబర్దస్త్ ఫేమ్ బుల్లెట్ భాస్కర్, నరేష్, జితేంద్ర, శ్రీదేవి డ్రామా కంపెనీ ఫేమ్ సత్య సంగీతవిభావరి వంటి సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించనున్నాయి. ఈసందర్భంగా నియోజకవర్గ స్థాయిలో మహిళలకు జరిగిన ముగ్గుల పోటీ విజేతలకు,వాలీబాల్ విజేతలకు బహుమతులు అందజేయబడును.

బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, జనసేన నాయకులు బన్నీ వాసు, బోణం చినబాబు, బిజెపి నాయకులు ఉన్నమట్ల కబర్ది, ఎర్రం శెట్టి పద్మారావు తదితరులు పాల్గొంటారు.

విలేకరుల సమావేశంలో కూటమి నాయకులు గండేటి వెంకటేశ్వరరావు, పెచ్చెట్టి బాబు,కర్నేన గౌరు నాయుడు,బోనం చిన్నబాబు, ఉన్నమట్ల కబర్ది ,యర్రంశెట్టి పద్మారావు, మహమ్మద్ జానీ, పీతల శ్రీనివాస్,అంగర చిన్న ,దాసరి రత్నం రాజు,పాలవలస తులసి రావు,తులా రామలింగేశ్వరరావు, ఇంటి శ్రీరాముడు, కె. జయప్రకాష్ నారాయణ, బీరక ప్రసాద్, బందెల భాస్కరరావు, మేడిశెట్టి కేశవ, తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌తో టిడిపి సీనియర్ నేత 'కాపా' భేటీ

మొదటిపేజి తరువాయి

. నూజివీడు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని కాపా శ్రీనివాసరావు కోరారు. నియోజవర్గ అభివృద్ధికి తప్పకుండా సహకరిస్తానని ఐటీ మంత్రి నారా లోకేష్ ఈ సందర్భంగా కాపా శ్రీనివాసరావుకు హామీ ఇచ్చారు.

## కోడి పందాలు నిర్వహించాలంటే భయపడాలి

మొదటిపేజి తరువాయి

గుండాట, మద్యం అక్రమ రవాణాపై నిరంతర గట్టి నిఘా ఉంచాలన్నారు. కోడిపందేలు ఆడటం, నిర్వహించడం చట్టరీత్యా నేరమన్నారు. జిల్లాలోని డిఎస్పీలు, ఎస్ హెచ్ఓలతో సమన్వయంతో పర్యవేక్షించడానికి సబ్ కలెక్టర్, రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహశీల్దార్లు వారి సంబంధిత కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కోడిపందేల నిర్వహకులపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు.హైకోర్టు ఆదేశాలు మేరకు జిల్లాలో ఇప్పటికే మండలస్థాయిలో ఏర్పాటుచేసిన సంయుక్త తనిఖీ బృందాలు సమర్థవంతంగా పనిచేయాలన్నారు. సెక్షన్-163 బిఎన్ఎస్ఎస్ కింద కోడిపందేలు కోసం సిద్ధం చేసిన మైదానాలను ట్రాక్టర్లు,జేసిబిలు ద్వారా తొలగించాలన్నారు. కోడిపందేలు, జూదం, బెట్టింగ్, నిర్వహణ కోసం సేకరించిన ఏదైనా డబ్బును సంబంధిత వ్యక్తులనుండి సంయుక్త తనిఖీ బృందాలు స్వాధీనం చేసుకొనే అధికారం ఉందన్నారు. గ్రామస్థాయిలో కూడా పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటుచేయాలని తహశీల్దార్లను ఆదేశించారు. ప్రతి గ్రామంలో ఖాళీస్థలాలు, కోడిపందేలు కోసం సిద్ధంచేసిన మైదానాలను గుర్తించి స్వాధీనం చేసుకోవాలన్నారు. వ్యవసాయ క్షేత్రాలు, తోటలు, ఇతర బహిరంగ ప్రదేశాలు కోడిపందేలు, జూదాల నిర్వహణకు నిషిద్ధమన్నారు. ఇందుకు సంబంధించి సంబంధిత గ్రామ పంచాయితీల్లో తగిన నోటిఫికేషన్ జారీ చేయాలని పంచాయితీ కార్యదర్శులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిషోర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ నేపద్యంలో జిల్లాలోఎక్కడైనా కోడిపందేలు, పేకాటలు నిర్వహించినా, బెట్టింగులకు పాల్పడినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. గతంలో ఇదే తరహాలో నేరాలకు పాల్పడి అరెస్టయిన వ్యక్తులను పోలీస్ స్టేషన్‌కు పిలిచి మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అయిన తహశీల్దార్ వద్ద ముందస్తుగా బైండోవర్ చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు ,ఎస్‌బి సిఐ మల్లేశ్వర రావు తదితరులు పాల్గొనగా ఆయా రెవిన్యూ డివిజన్ల నుంచి నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్, ఏలూరు, జంగారెడ్డిగూడెం ఆర్డీఓలు అచ్యుత అంబరీష్, ఎం.వి. రమణ, పలువురు డిఎస్పీలు, తహశీల్దార్లు, ఎస్ హెచ్ఓలు తదితరులు హాజరయ్యారు.

## కోడిపందాల బరులు సిద్ధం ఇక జేబులు గుల్ల

మొదటిపేజి తరువాయి

ములగలంపల్లి గ్రామాలలో కోడిపందాలు నిర్వాహకులు బరులను సిద్ధం చేస్తున్నారు.సంక్రాంతి మూడు రోజులు సంప్రదాయబద్దంగా కత్తులు లేకుండా కోడిపందాలు నిర్వహణ కు మౌఖిక అనుమతులు వచ్చినప్పటికీ దానిని ఆధారంగా అనేక అసాంఘిక అశ్లీలతలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతు న్నారు. కోడిపందాల మాటున గుండాట, పేకాట,కోసు పందాలు,మద్యం బెల్ట్‌షాపులు నిర్వహించడం, బిర్యాని సెంటర్లు ఏర్పాటు చేయడం ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు పెట్టుకునేందుకు నిర్వాహకులు అనుమతినిచ్చి ప్రాంతాన్ని బట్టి వీరి వద్ద నుండి ముందుగానే లక్షల్లో వసూలు చేసుకుని జేబులు నింపుకుం టారని పలువురు వాపోతున్నారు.సంప్రదాయాల పేరున మండలంలో మొత్తంగా కోట్లాది రూపాయలు చేతులు మారతా యని దానిలో నిర్వాహకులదే అధిక వాటాగా ఉంటుందంటు న్నారు. అధికంగా ఆదాయం రావడంతో ప్రతి ఏటా పందాలపై ఆధారపడే నిర్వాహకుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. నిర్వాహకులు రూపాయికి పది రూపాయలు వసూలు చేయడంతో సామాన్య మధ్యతరగతి ప్రజలు కోడిపందాల బరుల వద్దకు వెళ్లాలంటేనే భయభ్రాంతులకు గురవుతున్నామంటున్నారు. గత ఏడాది అనేక చోట్ల వివాదాలు జరిగి గాయాలు పాయలైన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేస్తున్నారు. సంప్రదాయా పందాలు నిర్వహించుకోండి అంటూ మౌఖిక ఆదేశాలు ఆధారం చేసుకుని నిర్వహించే అసాంఘిక కార్యక్రమాలపై పోలీస్ అధికారులు, ఉన్నత అధికారులు దృష్టి సారించి పందేల నిర్వహణపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## భీమడోలు పంచాయతీ వర్కర్స్‌కి నూతన వస్త్రాలు

**భీమడోలు,మేజర్‌న్యూస్:** సంక్రాతి పర్వదినాన్ని పురస్కరించుకొని భీమడోలు గ్రామ పంచాయతీ వర్కర్స్ అందరికి సర్పంచ్ సునీత మాన్ సింగ్,కార్యదర్శి తనూజ కలసి నూతన వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలుగు వారి గొప్ప పండుగ సంక్రాంతి అని అందరు సంతోషం గా జరుపుకోవాలని పంచాయతీ ని నిత్యం కంటికి రెప్పలా కాపాడుతూ పనిచేస్తున్న వర్కర్స్ క్షేమం ముఖ్యమని అన్నారు. కార్యదర్శి మాట్లాడుతూ గ్రామం పరిశుభ్రత లో ప్రముఖ పాత్ర వారిదేనని, మంచినీరు, వీధిలైట్స్ మొదలగు పనులు వారివలనే సాధ్యం అని అన్నారు.

## కైకలూరు జాబ్ మేళాలో 21 మందికి ఉద్యోగాలు

**ఏలూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్ మరియు జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త అధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, కైకలూరు లో శు క్రవారం నిర్వహించిన జాబ్ మేళా కు 62 మంది యువత హాజరు అయి 21 మంది వివిధ కొలువులకు ఎంపిక చేసినట్లు ఏలూరు జిల్లా నైపుణ్యాభివృది సంస్థ అధికారి ఎన్. జితేంద్ర బాబు శుక్రవారం తెలిపారు. ఈ జాబ్ మేళా లో హోమ్ కేర్ సర్వీస్, నవతా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ కంపెనీల ప్రతి నిధులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శాంతి జ్యోతి, ఎన్.టి.ఓ రవిశ్యామ్ కోఆర్డినేటర్ ప్రసాద్, సునీల్ పాల్గొన్నారు.

## 12న మాడ్యులర్ కిచెన్ కప్ బోర్డు పరిశ్రమ ప్రారంభం

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం క్రింద ఆధునిక టెక్నాలజీ తో అభి ఇంటీరియల్స్ మాడ్యులర్ కిచెన్ కప్ బోర్డ్ పరిశ్రమను ఈనెల 12వ తేదీ ఆదివారం స్థానిక ఇండస్ట్రియల్ ఎస్టేట్ నందు ప్రముఖులు ప్రారంభిస్తున్నట్లు విశ్వబ్రాహ్మణ ఉద్యోగ వ్యాపారస్తుల సంక్షేమ సంఘం అధ్యక్షులు అప్పల భక్తుల శివకేశవరావు (శివ శ్రీ)తెలిపారు. సంప్రదాయ కార్పెంటర్ కుటుంబానికి చెందిన పెంటపాటి కామాక్షి దేవి రమేష్ ఈపథకంసహాయంతో పరిశ్రమను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.ఈపరిశ్రమను ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ చంటి, తపనఫౌండేషన్ ఛైర్మన్ గారపాటి శీతారామాంజనేయచౌదరి,ఎపిఎస్ ఆర్టిసి రీజనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు,ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించనున్నట్లు తెలిపారు .విశ్వబ్రాహ్మణ సాంప్రదాయ వృత్తులవారు ఈకార్యక్రమానికి హాజరుకావలశిందిగా కోరారు.

# దాబాల్లో మూడు పెగ్గులు - మూడు ముక్కలు

**– ఆహార ప్రియులకు ఇబ్బందికరంగా దాబాలు**

**– నిబంధనలకు విరుద్ధంగా సిట్టింగ్ ఏర్పాటు**



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** మూడు పెగ్గులు మూడు ముక్కలతో దాబాలు కళకళలాడుతున్నాయి. తీరుబడిగా కూర్చుని కడుపునిండా తాగడానికి దాబాలుమందుబాబులకు ఎంతగానో ఉపయోగపడు తున్నాయి. దాబాల్లో ఆహారం తినడానికి వెళ్లే వారికి మందుబాబులు దర్శనమి స్తుండడంతో వెళ్లినవారు వెనక్కి రావలసిన పరిస్థితి ఏర్పడుతుంది. అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో ధాబాల్లో ఇష్టరాజ్యంగా కొనసాగుతుంది. మండలం లోని బుట్టాయిగూడెం, రామారావు పేట సెంటర్లో ఉన్న దాబాల్లో సిట్టింగ్ ఏర్పాటు చేసి తినడానికి వెళ్ళిన వారిని మందుబాబులు ఇబ్బందులకు గురి చేస్తున్నారనే ఆరోపణలు ఇటీవల కాలంలో ప్రజల నుండి ఎక్కువగా వస్తున్నాయి. ఆహారం తినే వారి పక్కన మందుబాబులు మద్యం సేవించడంతో తినలేక వెళ్ళిపోతున్నామని పలువురువాపోతు న్నారు. దాబాల్లో నిబంధనలు ప్రకారంఆహారంమాత్రమే ఏర్పాటు చేసుకోవాలి సిట్టింగ్‌లు పెట్టుకోవాలంటే అధికారుల నుండి అనుమతులు తీసుకోవాలి కానీ నిబంధనలకు విరుద్ధంగా సిట్టింగ్‌లు ఏర్పాటుచేసి నిబంధనలను తుంగలోకి తొక్కుతున్నారనే ఆరోపణలు ప్రజల నుండివస్తున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా సిట్టింగ్ లు నిర్వహిస్తున్న పట్టించుకొనే అధికారులు కరువయ్యారనే విమర్శలు లేకపోలేదు. ధాబాల్లో సిట్టింగ్ నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని అధికారులు చెపుతారే తప్ప అవి అమలు జరగడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఇటీవలే జంగారెడ్డిగూడెంలోని ఒక దాబాలో మద్యం ఎక్కువై యువకులు కుర్చీలు బెంచీలు పగలకొట్టారని అయినప్పటికీ ధాబాల్లో మద్యం అరికట్టలేకపోతున్నారని పలువురు చెబుతున్నారు. అయితే వివిధ శాఖలకు చెందిన క్షేత్రస్థాయి ఉద్యోగులు దాబాల్లో తమకు నచ్చినవి తిని వస్తున్నారని అందుకే ఎవరు పట్టించుకోవడంలేదని ఆహార ప్రియులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దాబాల్లో సిట్టింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని ఏజెన్సీ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.

# రాష్ట్ర ప్రతిష్టతను దిగజార్చిన తిరుపతి తొక్కిసలాట ఘటన : వడ్డి రఘురాం



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** తిరుపతి పుణ్యక్షేత్రంలో జరిగిన తొక్కిసలాట రాష్ట్ర ప్రతిష్టతను దిగజార్చిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగపు అధ్యక్షులు వడ్డి రఘురాం నాయుడు ఆరోపించారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇటువంటి సంఘటన చోటు చేసుకోవడం అమానుషమని అన్నారు. చనిపోయిన వారికి, క్షతగాత్రులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని అన్నారు. మరణించిన కుటుంబాలకు స్వామివారి దయతో మనోధైర్యం కల్పించాలని కోరుకున్నారు. ఇటువంటి సంఘటనతో రాష్ట్ర ప్రతిష్టను ప్రపంచవ్యాప్తంగా అభాసుపాలు చేసిన వ్యక్తి చంద్రబాబుని ఆరోపించారు. కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి భక్తులకు చంద్రబాబు మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. స్వామివారి ప్రసాదాన్ని గతంలో అభాసుపాలుచేసిన వ్యక్తి చంద్రబాబు అని విమర్శించారు. కలియుగ దైవం వెంకటేశ్వర స్వామితో ఆటలు ఆడుకోవడం ప్రమాదకరమని విషయాన్ని చంద్రబాబు గతంలో చవి చూసారని ఆరోపించారు. చనిపోయిన కుటుంబాలకు 50 లక్షల రూపాయలు ఇవ్వాలని, క్షతగాత్రులు ఒక్కొక్కరికి 5లక్షలు ఇవ్వాలని అన్నారు.

# కోడిపందాలు, బెట్టింగుల నియంత్రణకు కంట్రోల్ రూమ్‌లు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రముల ఉమ్మడి హైకోర్టు వారు వివిధ ప్రజా ప్రయోజనాల వ్యాజ్యముల కేసు విషయములో అనగా (పిఐఎల్ నెం. 320/2014, 305/2016, 177/2016) డిసెంబర్ 26వ తేదీ 2016 న ఇచ్చిన ఉత్తర్వులు ప్రకారం, పక్షులు, జంతువుల పై క్రూరత్వ నివారణ చట్టం, 1960,ఆంధ్ర ప్రదేశ్ గేమింగ్ చట్టం, 1974 ప్రకారం కోడిపందెములు, బెట్టింగ్లు నిర్వహించుట, ప్రోత్సహించుట ,పాల్గొనుట చట్ట విరుద్ధమని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. సదరు ఉత్తర్వులను అతిక్రమించినచో సంబంధిత చట్టముల ప్రకారం శిక్షార్హులు అని హెచ్చరించారు. జిల్లాలో ఎవరైనా పై ఉత్తర్వులను అతిక్రమించిన యెడల సదరు సమాచారమును జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం ఫోన్ నెం. 08812-224519 లేదా టోల్ ఫ్రీ నెం. 1800-2331077కు సమాచారం తెలియజేయాలని కోరారు. సూపరింటిం డెంట్ ఆఫ్ పోలీసు, ఏలూరు జిల్లా, రెవిన్యూ డివిజినల్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లుఏర్పాటు చేయడమైన దన్నారు. సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు కార్యాలయంలో - 9550351100/112,ఏలూరు ఆర్డిఓ కార్యాలయంలో 7842530956, నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో 08656-232717,జంగారెడ్డిగూడెం ఆర్డిఓ కార్యాలయం లో 8309705048 నెంబర్లతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో

# కొల్లేరు ప్రజల పొట్ట కొట్టవద్దు

**ఏలూరురూరల్,మేజర్‌న్యూస్:** ఎకో సెన్సిటివ్ జోన్ (పర్యావరణ సున్నిత ప్రాంతం) పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐదో కాంటూరు పైన పది కిలోమీటర్ల మేర ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయకూడదంటూ 26 రకాల నిబంధనలు పెట్టి 89 గ్రామాల పరిధిలోని లక్షలాదిమంది ప్రజలను నిరాశ్రయులను చేసే చర్యలను తక్షణం ఆపాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె. శ్రీనివాస్,ఆర్ లింగరాజు అన్నారు. ఈరోజు కొల్లేరు ప్రాంత పర్యటనలో భాగంగా తిమ్మారావు గూడెం, కె.దుర్గాపురం,చాటపర్రు, గుడివాక లంక తదితర గ్రామాలను వారు పర్యటించారు. కొల్లేరు గ్రామాల్లోని ప్రజలతో ప్రత్యక్షంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 2006 సంవత్సరంలో కొల్లేరు ఆపరేషన్ పేరుతో ఐదో కాంటూరు లోపల ఉన్న వేలాది ఎకరాల చెరువులన్నింటినీ ధ్వంసం చేయడంతో లక్షలాదిమంది కొల్లేరు వాసులు జీవనం నాశనం అయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నాటినుండి నేటి వరకు కొల్లేరు ప్రాంత వాసులకు ఉపాధి లేక సుదూర ప్రాంతాలకు వలస పక్షుల వలసలు పోతున్నారన్నారు. కొల్లేరును ఐదో కాంటూర్ నుండి మూడో కాంటూరు వరకు కుదిస్తూ అసెంబ్లీలు సైతం తీర్మానాలు చేసినప్పటికీ నేటికీ అమలు జరగకపోవడం విచారకరమన్నారు. దానికి తోడు మూలిగేనక్కపై తాటి పండు పడ్డట్లు ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో



ప్రజాభిప్రాయ సేకరణ చేస్తూ ఐదోకాంటూరు పైన ఉన్న పది కిలోమీటర్ల మేర లక్షలాదిమంది ప్రజల జీవనాన్ని ధ్వంసం చేసే చర్యల పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కొల్లేరులో రెగ్యులేటర్లు తక్షణమే నిర్మించి సాంప్రదాయ వ్యవసాయానికి అవకాశం కల్పించాలని కొల్లేరు లో ఉన్న 22 వేల ఎకరాల ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని వారు డిమాండ్ చేశారు.

# ఆక్రమణలు తొలిదశలోనే అడ్డుకోవాలి

## : కమిషనర్ అంజయ్య



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** మున్సిపల్ కమీషనర్‌యం అంజయ్య ఇంజనీరింగ్, సచివాలయసిబందితో కలసి శుక్రవారం పలు వార్డులలో పర్యటించారు. ఈసందర్భంగా సిబందికి పలు అంశాలపై సూచనలు సలహాలు చేశారు. ప్రజలు స్థానికంగా ఎదుర్కొనే పారిశుధ్యం, వీధి దీపాలు, త్రాగునీటి సరఫరా సమస్యలపై సచివాలయ సిబ్బంది సంయుక్తంగా భాధ్యత తీసుకోవాలని ప్రతి రోజు సచివాలయ పరిధిలో ప్రజలతో మమేకమవుతూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాల న్నారు. ప్రధానంగా రోడ్లు, డ్రైన్ల ఆక్రమణలను తొలిదశలోనే అడ్డుకోవాలని స్పష్టంచేశారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలని పనులను నేరుగా పరిశీలించిన తదుపరి బిల్లుల చెల్లింపుకు ప్రాసెస్ చేస్తామన్నారు. ఇంజినీరింగ్ అధికారులు నూతన రోడ్ల ఏర్పాటు ప్రతిపాదనల్లో తప్పనిసరిగా ఎండ్ టు ఎండ్ రోడ్, డ్రైన్లు ఉండేలా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో ఇంజనీరింగ్, సచివాలయ,సానిటరి సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీ సిబ్బంది,కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ



**భీమడోలు,మేజర్‌న్యూస్:** పొలసానిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ షేక్ రహీమా బేగం హసేన, షేక్ హసేన దంపతులు తోపాటు గ్రామపంచాయతీ కార్యదర్శి జయరామకృష్ణ సంక్రాంతి సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బందికి కార్మికులకు నూతన వస్త్రాలు,నిత్యావసర వస్తువులు పంపిణీ కార్యక్రమాన్ని శు క్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బందితో పాటు పారిశుద్ధ్య, నీటి సరఫరా కార్మికులకు వాటిని అందజేశారు. ఈ తరహా కార్యక్రమం చేపట్టిన గ్రామపంచాయతీ సర్పంచ్ దంపతులను పలువురు అభినందించారు కార్యక్రమంలో ప్రముఖులు ఎం రమేష్ ,ఎం శ్రీను బాబు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన




**నరసాపురం,మేజర్‌న్యూస్ :** మున్సిపల్ ఉద్యోగకార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ మున్సిపల్ ఉద్యోగులు కార్మికులు సమస్యలు పరిష్కరించాలని గతంలో సమ్మె చేసిన సందర్భంగా సమ్మె కాలంలో ఒప్పందాలను జీవోలు రూపంలో జారీ చేయాలని, ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం జీతాలను పెంపుదల చేసి వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను తక్షణం అమలు పరచాలని డిమాండ్ చేశారు. క్రాఫ్ట్ డ్రైవర్లకు జీతాలు పెంచి ప్రతినెల జీతం అందజేయాలన్నారు. పర్మినెంట్ కార్మికులకు జిపిఎఫ్ అకౌంట్లు సరెండర్ లీవ్లను ఇవ్వాలన్నారు. బదిలీలు కోవిడ్ కార్మికులకు జీతాలను జీవో నెంబర్ 36 ప్రకారం చెల్లించాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఎక్స్‌గ్రేషియా 62 సంవత్సరాల వయోపరిమితిని పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగ కార్మిక నాయకులు నల్లి థమస్, చిక్కాల వాసు,కమిటీ సభ్యులు కున వెంకట రమేష్, జీవివి సత్యనారాయణ, తోటపార్థసారథి,షేక్ అమీనా,టి కళ్యాణి, డి రాజ్యలక్ష్మి,పడవల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ గోడలపై వాల్ పోస్టర్లు అతికించి సుందరీకరణను పాడు చేయవద్దు

**- కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్,కమిషనర్ భాను ప్రతాప్**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** సుందరీకరణ చర్యల్లో భాగంగా ఏలూరు నగరాన్ని రంగులతో అలంకరిస్తున్నామని అయితే వివిధ సంఘాలవారు,ఇతరులు మున్సిపల్ గోడలపై వాల్ పోస్టర్లు అతికించి సుందరీకరణను పాడు చేస్తున్నారని అటువంటి వారిపై నాన్ బెయిల్ బుల్ సెక్షన్లలో కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు,కమిషనర్ఏ.భానుప్రతాప్ హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి,శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య, నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగ సందర్భంగా నగరానికి విచ్చేస్తున్న అతిధులను ఆహ్వానిస్తూ ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నగరం అంతా పరిశుభ్రత-సుందరికరణ చర్యలు చేపట్టామన్నారు. అందులో భాగంగా సుందరీకరణ పనులలో మేము సైతం అంటూ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు,కమిషనర్ ఏ.భాను ప్రతాప్,పలువురు కార్పొరేటర్లో మున్సిపల్ అధికారులు స్వయంగా డివైడర్లకు రంగులు వేశారు. కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, కమిషనర్ ఏ.భాను ప్రతాప్ మాట్లాడుతూ ప్రజాధనం లక్షలాది రూపాయలు హెచ్చించి నగరంలో డివైడర్లు,గోడలు రంగులు వేసి ప్రజలను ఆకట్టుకునే విధంగా వివిధ రకాల చిత్రాలను వేసి సుందరికరణ చేస్తుంటే వివిధ సంఘాల వారు,విద్యాసంస్థలవారు,వివిధ పార్టీలకు సంబంధించిన వారు అర్ధరాత్రి సమయాల్లో రంగులు వేసిన గోడలపై పోస్టర్స్ అతికించి సుందరీకరించిన నగరాన్ని అసహ్యంగా తయారు చేస్తున్నారన్నారు కార్పొరేషన్ తరపున రాత్రిపూటలు నిఘ ఏర్పాటు చేసి పోస్టర్స్ అతికించిన వారిని పట్టుకుని వారిపై నాన్ బెయిల్ బుల్ సెక్షన్ కింద పోలీసు కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తీవ్రంగా హెచ్చరించారు.

# అండన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు తనిఖీ చేయాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా పరిషత్ కార్యాలయంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో గల మండల పరిషత్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మ ప్రసాద్. మండల పరిషత్ అధికారులు తమ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు అంగన్వాడీ కేంద్రాలు పాఠశాలలను ఎప్పటికప్పుడు తనిఖీ ీ చేయాలని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఛైర్పర్సన్ పద్మశ్రీ మాట్లాడుతూ జిల్లా పరిషత్‌లో మంజూరైన పనుల ప్రగతి ప్రభుత్వం ప్రతిష్మాకంగా చేపట్టిన పల్లె పండుగ పనుల ప్రగతి ని సమీక్షించారు. పనులపై ఆడిట్ జరిపించాలని చెప్పారు. గ్రామాల్లో ప్రజలకు అధికారులు అందుబాటులో ఉంటూ కార్యాలయాల పనితీరు మరింత మెరుగు పరిచేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వాహన అధికారి కెఎస్ఎస్ సుబ్బారావు, ఉపముక్యకార్య నిర్వాహన అధికారి భీమేశ్వర్ ,పశ్చిమ గోదావరి జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ ఎస్.శ్రీనివాస్,ఏలూరు జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ రమణ మూర్తి,పిడి డ్వామా వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

# సంక్రాంతి ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలి



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** కళాశాల విద్యార్థులు సంక్రాంతి పండుగను సాంప్రదాయబద్ధంగా ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని శ్రీ మాధురి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ కె. ప్రేమ్ కుమార్ కోరారు. శుక్రవారం సాయంత్రం కళాశాలలో విద్యార్థులు సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా భోగి మంటలు వేశారు. సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శించారు. ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం తగు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులు సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు,జూదం,ఇతర అసాంఘిక కార్యక్రమాల కు. దూరంగా ఉండాలని కోరారు. ప్రభుత్వం వీటని నిషేధిస్తూ. ఉత్తర్వులను జారీ చేసిన విషయం తెలుసుకోవాలని కోరారు. చట్ట ప్రకారం విద్యార్థులు నడుచుకోవాలని కోరడంతో పాటు విద్యార్థులకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు అశోక్, కేసరి, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ బాలు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలి

**- పోలీస్,రెవెన్యూ అధికారులు ఆదేశం**



**కైకలూరు, మేజర్‌న్యూస్:** కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ ,తాసిల్దార్ ఎండి ఇబ్రహీం ఎస్సై ఆర్ శ్రీనివాస్ రెవెన్యూ,పోలీస్ సిబ్బంది సంక్రాంతి పండగ సందర్భంలో గతంలో కోడిపందాలు నిర్వహించిన ప్రాంతాలలో ఆటపాక, రాచపట్నం గ్రామాలలో పర్యటన చేసి అక్కడ నివసిస్తున్న ప్రజలకు జూదల వలన కలిగే అనర్ధాలను గురించి వివరిచారు. జూదాలలో పాల్గొంటే పండగ రోజులలో ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని పండగ రోజులలో ప్రశాంతమైన వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి పండగలను జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ ప్రజలు పండగ రోజులలో జూదా లలో పాల్గొన్న నిర్వహించిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని,సాంప్రదాయాల పేరుతో కొంతమంది పోలీసు వారి పర్మిషన్‌లు ఉన్నాయని చెప్పినమ్మించి, పేకాట కోడిపందాలు నిర్వహించే వారిపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.మీ పిల్లలు పేకాట కోడి పందాలలో పాల్గొంటే,కేసులు నమోదు అయితే వారి బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని, ప్రతి ఒక్కరూ గమనించాలని భవిష్యత్తులో ఈ కేసులు వారి భవిష్యత్తుకు ప్రతిబంధకాలుగా ఉంటాయని హెచ్చరికలు జారీ చేశారు.

## క్షీరరామంలో ముక్కోటి ఏకాదశి దర్శనం





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం,పాలకొల్లు, క్షేత్రపాలకులు శ్రీ జనార్ధన స్వామి వారికి ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం ప్రత్యేక అలంకరణతో భక్తులకు స్వామి దర్శనం ఇచ్చారు, వేకువ జాము నుండి వేలాది మంది భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు గావించారు, సాయంత్రం గరుత్మంతుడు తదితర ఉత్సవ విగ్రహాలతో నగరసంకీర్తనజరిగింది,దేవస్థానం కార్యనిర్వాహణా ధికారి ముచ్చర్ల శ్రీనివాస్ పర్యవేక్షణలో నిర్వహించారు,

## కౌలు రైతులు బ్యాంకు రుణాలు సద్వినియోగం చేసుకోవాలి



**యలమంచిలి,మేజర్‌న్యూస్ :** కౌలు రైతులు బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలపడాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం యలమంచిలి మండలం గుంపర్రు గ్రామం సచివాలయం వద్ద నిర్వహించిన కౌలు రైతులకు పంట రుణాలు మంజూరు, పంటల బీమా పథకంపై జరిగిన అవగాహన సదస్సుకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కౌలు రైతులకు, రైతులకు బ్యాంకు రుణాలు, పంటల బీమాపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. రైతులకు ఎటువంటి సమస్యలు ఉన్న సంబంధిత శాఖల అధికారులు దృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ నెలాఖరు లోపు అందరికీ రుణాలు అందేలా చూడాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అందరికీ రబీ పంట కాలంలో ఈ పంట నమోదు చేయించాలని అన్నారు. ప్రస్తుతం ఊడుపులు జరుగుచున్న కారణంగా రైతు సేవా కేంద్రం సహాయకులు త్వరితగతిన ఇ-పంటలో వారి పేర్లును నమోదు చేయడమేకాకుండా, వాస్తవ సాగుదారులను మాత్రమే గుర్తించి నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు,లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ ఎ.నాగేంద్ర ప్రసాద్, ఏ డి ఏ అనిల్ కుమారి, తహసిల్దార్ గ్రంధి పవన్, ఎంఏఓ దేవి, గ్రామ సర్పంచ్, రైతులు, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు



**చింతలపూడి,మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ చైతన్య టెక్నో స్కూల్ పాఠశాలలో సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ టి.సురేష్ మాట్లాడుతూ పల్లె ప్రజలు ఆనందోత్సవాలతో 3 రోజులపాటు జరుపుకునే తెలుగు పండుగ సంక్రాంతి. ఇది ధనుర్మాసంలో వస్తుంది. అన్ని పండుగలు తిథి ఆధారంగా జరుపుకుంటే, సంక్రాంతి మాత్రం సూర్యగమనం ఆధారంగా జరుపుకుంటాం. సంక్రాంతి నాడు సూర్యుడు దక్షిణాయనం పూర్తిచేసుకొని ఉత్తరాయణంలోకి ప్రవేశించేటప్పుడు ఈపండుగను జరుపుకుంటాం. అనగా మకర రాశిలోకి ప్రవేశించటం జరుగుతుంది. సంక్రాంతి ఉత్సవాలను కొందరు నెలరోజులపాటు జరుపుకుంటారని దక్షిణభారతదేశంలోని తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలలో ఈ పండుగను జరుపు కుంటారు. ఈ పండుగ 3 రోజులను భోగి, మకర సంక్రాంతి, కనుమ పేర్లతో పిలుస్తారనీ పిల్లలకు వివరించారు. ఆటపాటలతో, బొమ్మల కొలువులతో, భోగిపళ్ళతో నృత్యాలతో పిల్లలు అలరించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పార్థసారథి,ఆర్ఐ ఉదయ భాస్కర్, కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు ,డీన్ మధుబాబు ఏఓ రవీంద్ర ,ప్రీ ప్రైమరీ ,ప్రైమరీ ఇన్చార్జెస్ ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కరాటం రాంబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బాలరాజు





**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్** : డిసిసిబి మాజీ చైర్మన్ సీనియర్ నాయకులు కరాటం రాంబాబు జన్మదిన వేడుకలలో పాల్గొన్న శాసనసభ్యులు చిర్రి బాలరాజు, జనసేన అధికార ప్రతినిధి గడ్డమణుగు రవికుమార్ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం బుట్టాయిగూడెంలో కరాటం రాంబాబు నివాసంలో జరిగిన వేడుకలలో జనసేన నాయకులు అభిమానులు కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు కరాటం రాంబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి, ట్రైకార్ చైర్మన్ బొరగం‌శ్రీనివాస్‌లు జన్మదినాన్ని పురస్కరించుకొని కూటమి నాయకులు వారికి శుభాకాంక్షలు తెలిపారు. వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మండలంలోని పి అంకంపాలెం గ్రామానికి చెందిన ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, కోలా మధు, టిడిపి మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి కృష్ణ,టిడిపి జిల్లా నాయకులు ఉండవల్లి సోమసుందరం, గద్దె సుబ్రహ్మణ్యం, ఈడుపుగంటి అచ్యుతరావు,గారపాటిశ్రీనివాస్,బుడుపుటీ చిరంజీవి, తంబిన సాంబ టిడిపి నాయకులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

## మానసిక,విభిన్న ప్రతిభావంతుల వసతి గృహాన్ని సందర్శించిన న్యాయ సేవాధికారి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ తంగెళ్ళమూడిలోని విన్సెంట్ డి పాల్ మానసిక విభిన్న ప్రతిభావంతుల వసతి గృహాన్ని సందర్శించారు. వసతి గృహంలో అందిస్తున్న వైద్య,ఆహార సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఈ (మానసిక) విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వ పథకాలను పొందటంలో గాని,ఆస్తుల పొందటములో సమస్యలు ఉన్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉచితంగా న్యాయ సహాయాన్ని అందిస్తుందని తెలియజేశారు. అలాగే ఎటువంటి న్యాయ సలహాలకైనా 15100 టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో సిస్టర్ అన్నే డిసి, ప్యానల్ లాయర్ పి.వెంకటేశ్వరరావు,పారా లీగల్ వాలంటీర్ ఎం.మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణాంధ్రలో సంక్రాంతి సంబరాలు

**నరసాపురంరూరల్,మేజర్‌న్యూస్** : మండలంలోని సీతారాంపురంలోగల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల ఏఐ అండ్ ఎంఎల్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారంసంక్రాంతి సంబరాలు నిర్వహించారు.గంగిరెద్దులతో ఆటలు .కోలాటం, ఫుట్ స్టాల్ లాంటి కార్యక్రమాలతో ఎంతో ఉత్సాహంగా సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్‌కె.వి.సత్యనారాయణ ,ట్రెజరర్ కే.వెంకటేశ్వరస్వామి,డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, పి.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఎస్.సురేష్ కుమార్,వైస్ ప్రిన్సిపాల్ ఏ గోపీచంద్ ఏఐ అండ్ ఎంఎల్ విభాగాధిపతి బొమ్మ రామకృష్ణవిభాగసిబ్బంది,విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ విద్యానిధి స్కూల్లో సంక్రాంతి సంబరాలు

## - విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు





**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్** : జీలుగుమిల్లిలోని శ్రీ విద్యానిధి స్కూల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. స్కూల్లో నర్సరీ నుంచి ఏడో తరగతి వరకు ఉన్న విద్యార్థులు తో ముగ్గులపోటీలు, ఆటలపోటీలు పాటలు నృత్యలతో సంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భోగి పండుగ విశిష్టతను తెలిసేలా చిన్నారులకు భోగి పళ్ళు పోయించారు. మకర సంక్రాంతిని పురస్కరించుకొని పెద్దలకు పితృదేవతలకు పాడిపంటలకు ఏ విధంగా కృతజ్ఞతలు తెలుపుతాము అనే అంశం పై విద్యార్థులకు వివరిస్తూ చేసి చూపించారు. కనుమ రోజు పాడిపంటలను కాపాడుకోవడం ధనధాన్యాలను ఇంటికి తెచ్చుకోవడం సిరిసంపదలతో ఉన్న ఇల్లు ఏ విధంగా ఉంటుంది బంధువులతో ఆనందంగా గడపటం అనే అంశాలను సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు వివరంగా తెలియజేశారు. శ్రీ విద్యానిధి పాఠశాలలో విద్యతోపాటు క్రీడలకు సంప్రదాయ పండుగలకు ఎంతో ప్రాధాన్యతనిస్తూ వాటి విలువలు తెలియజేస్తూ క్రమశిక్షణతో విద్య బోధన చేస్తున్నట్లు పాఠశాల కస్పాండెంట్స్ ఎంవి రత్నం ప్రిన్సిపాల్ మరీదు మంగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం అనురాధ, నాగలక్ష్మి, రామచంద్రరావు, ఆర్ స్వర్ణలత, వై అపర్ణ, కే.రోజా శాంతి, బి.హారిక, వై.బృందావని, కె.కుసుమ, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో కోడి పందాలు నిర్వహించొద్దు



**ఇరగవరం,మేజర్‌న్యూస్:** సంక్రాతిని పురస్కరించుకుని గ్రామాల్లో ఎటుంటి కోడి పందాలు నిర్వహించవద్దని ఇరగవరం సబ్ ఇన్స్పెక్టర్ జానా సతీష్ అన్నారు. మండలం లోని తూర్పు విప్పరు గ్రామంలో ఏర్పాటు చేసిన అవగాహనా సభలో పాల్గొని మాట్లాడారు. సంక్రాతికి గ్రామాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు తప్ప మరే ఇతర కార్యక్రమాలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఇప్పటి వరకు కోడిపందాలు, జూదాలు, మొదలగు వాటినిర్వహణపై కఠినంగా వ్యవహారిస్తామని తెలిపారు. ఎటువంటి జూదాలు నిర్వాహణ చట్టావిరుద్ధమని వీటిని నిరోధించడానికి గ్రామాల్లో అవగాహనా సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజలుదీనిపై అవగాహన పెంచుకుని జూదాలకు దూరంగా ఉండాలిని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్,టీడిపి నాయకులు పాల్గొన్నారు.

## కార్యాలయ అధికారులు, సిబ్బంది సహకారం వల్లే ఉత్తమ తహసీల్దార్‌గా ఎంపిక



**భీమడోలు,మేజర్ న్యూస్** : రెవెన్యూకు సంబంధించి 2024- 25 ఆర్థిక సంవత్సరంలో ఉత్తమ పనితీరు కనపరిచినందుకుగాను జిల్లాస్థాయి ఉత్తమ తహసిల్దారిగా ఎంపిక కావటానికి వెనుక భీమడోలు కార్యాలయానికి చెందిన అధికారులు, సిబ్బంది, వీఆర్వోలు, ఇతర కార్యవర్గం అందజేసిన సహాయ సహకారాలు కారణమని భీమడోలు తహసిల్దార్ బి. రమాదేవి తెలిపారు. ఉత్తమ పనితీరు కనపరిచినందుకుగాను జిల్లా స్థాయిలో ఉత్తమ ఎమ్మార్వో గా ఎంపికై ప్రథమ స్థానాన్ని దక్కించుకున్న భీమడోలు తహసిల్దారును ఏలూరులో గురువారం జిల్లా కలెక్టర్,సంయుక్త కలెక్టర్ సత్కరించారు. ఈ నేపథ్యంలో భీమడోలు తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో వీఆర్వోల ప్రతినిధి శంకర్, సర్వేయర్ ధర్మారావు, ఆర్ ఐ కిరణ్ కుమారి ఇతర సిబ్బంది అధికారులు తహసిల్దారును సత్కరించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత తహసిల్దార్ మాట్లాడుతూ విధుల నిర్వహణలో భాగంగా ఆన్లైన్ సేవలు,ఫ్రీ హోల్డ్ రీ వెరిఫికేషన్ ,నీటి తీరువా వసూళ్ళు, కోర్టు వివాదాల పరిష్కారం స్పందన దరఖాస్తుల పరిష్కారం, రెవెన్యూ సదస్సుల సందర్భంగా స్వీకరించిన వినతుల పరిష్కారం ఇతర అంశాల్లో ప్రతిభ కనబ కనపర్చినందుకాను జిల్లాస్థాయిలో ఉత్తమ తహసిల్దారిగా ఎంపికైనట్టు తెలిపారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్,సంయుక్త కలెక్టర్,డిఆర్‌ఓలకుకృతజ్ఞతలు తెలియజేశారు.

## బిఎల్‌ఓల గౌరవ వేతనం విడుదల

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లాలోని బిఎల్‌ఓలకు 2021వ సంవత్సరం నుంచి రావాల్సిన గౌరవ వేతనాన్ని విడుదల చేస్తూ జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఉత్తర్వులు జారీచేశారు. జిల్లాలోని 7 నియోజకవర్గాలకు రూ.1,82,59,500 లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఉంగుటూరు నియోజకవర్గానికి రూ. 22.41 లక్షలు ,దెందులూరు నియోజకవర్గానికి రూ. 25.09 లక్షలు, ఏలూరు నియోజకవర్గానికి రూ. 22.02 లక్షలు, పోలవరం నియోజకవర్గానికి రూ. 29.82 లక్షలు, చింతలపూడి నియోజకవర్గానికి రూ.28.60లక్షలు, నూజివీడు నియోజకవర్గానికి రూ. 30.03 లక్షలు, కైకలూరు నియోజకవర్గానికి రూ. 24.61 లక్షలు విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వారికి విఆర్‌ఓల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు కృతజ్ఞతలు తెలిపారు.

# కన్నులపండువగా ద్వారకానాధుని వైకుంఠ ద్వార దర్శనం





**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రధాన దేవాలయాల్లో ఒకటైన ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకా తిరుమల చిన్న వెంకన్న ఆలయాన్ని ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం వేకువజాము నుండి భక్తులు క్యూలైన్లో భక్తులు బారులు తీరారు.వైకుంఠ ద్వారం ద్వారా దేవదేవుని దర్శించుకుని అనంతరం స్వామివారి నిజస్వరూప దర్శనాన్ని చేసుకున్నారు.గోవింద స్వాములు గోవింద నామస్మరణలతో శ్రీవారిని ఇరుముడితో దర్శించుకుని అనంతరం జంటగోపురాలువద్ద ఏర్పాటుచేసిన హెూమంలో హెూమ ద్రవ్యాలు వేసి 41 రోజులు భక్తిశ్రద్ధలతో దీక్షబూనిన మాలలు బ్రాహ్మణులతో తీయించారు.జిల్లా అధికారులు నాయకులు ఆలయాన్ని సందర్శించారు.ఆలయానికి విచ్చేసిన వారికి అధికారులు ఘన స్వాగతం పలికి ఉత్తర ద్వార దర్శనంలో వెండి గరుడవాహనం పై కొలువైన స్వామి అమ్మవార్లను దర్శించుకుని స్వామి వారి నిజస్వరూపం దర్శించుకున్నారు.

ఆలయ ముఖ మండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు పలకగా వారికి దేవాలయ ఇంచార్జి ఈ వో వేంద్ర త్రినాధ రావు స్వామివారి ప్రసాదాలను జ్ఞాపికను అందించారు.అధికారులు గత కొన్ని రోజులుగా భక్తుల రద్దీ దృష్ట్యా భారీ క్యూలైన్లను ఏర్పాటు చేసినా గోవింద స్వాములు,వృద్ధులు, మహిళలు, పసిపిల్లలతో క్యూలైన్లో గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఉందని భక్తులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నామని ఉద్యోగులు అత్యుత్సాహాన్ని ప్రదర్శించారని అధికారులు పర్యవేక్షణలో విఫలమయ్యారని భక్తిశ్రద్ధలతో వచ్చే భక్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా ఉన్నాయి అని భక్తులు తెలియజేశారు.

# అంబేద్కర్ విగ్రహం ప్రాంతాన్ని ఆధునీకరించండి ..

## - ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** పట్టణంలోని సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహం చుట్టూ పరిసరాలను శుభ్రం చేసి, ఆధునీకరణ పనులు చేపట్టి సుందరంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన ఈ ప్రాంతాన్ని సందర్శించి, పరిసర ప్రాంతంలో ఉన్న చెట్లు,విద్యుత్తుకు సంబంధించి వైర్లు, చిన్న చిన్న మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టాలని ఆదేశించారు. సంక్రాంతి పండుగ సమీపిస్తున్నందున దేశ విదేశాల నుండి ప్రముఖులు, బంధుమిత్రులు నరసాపురం విచ్చేస్తారని,సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసే సందర్భంలో విద్యుత్ వైర్లు కిందికి ఉండటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని, వాటిని వెంటనే తొలగించాలని ఆదేశించారు. త్వరితగతిన పనులు చేపట్టి భోగి పండుగ నాటికి ఈ ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య, ఇంజనీరింగ్ సిబ్బందితోపాటు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పొన్నాల నాగబాబు, జనసేన నాయకులు వలవల నాని, బందెల రవీంద్ర, వట్టిపోలు సతీష్, తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన వ్యాసరచన పోటీలు : పిడిఎస్‌యు

**ఏలూరు,మేజర్‌న్యూస్:** పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో ఏలూరు నగరంలో రెండు రోజులు పాటు నిర్వహించిన వ్యాసరచన పోటీలు ఈరోజు తో ముగిసాయి. రెండవ రోజు స్థానిక కోటదిబ్బ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాలలో ఉదయం 11:30 నుండి 12:30 వరకు జరిగాయి. 12మంది విద్యార్థులు ఈ వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నారు. ఈ వ్యాసరచన పోటీలకు అబ్జర్వర్లు గా కళాశాల తెలుగు లెక్చరర్స్ కే. జానకిరాణి,టీ. సూర్య కుమారి వ్యవహరించారు. ఈ వ్యాసరచన పోటీలను కళాశాల ప్రిన్సిపల్ రాజ్ కృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి.డి.ఎస్.యు విద్యార్థి సంఘం నిర్వహిస్తున్నటువంటి ఈ వ్యాసరచన పోటీలు విద్యార్థులకి ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కాకి నాని. నగర ప్రధాన కార్యదర్శి సొంగా సునీల్ కుమార్. నగర ఉపాధ్యక్షుడు వై.శాంతి కిరణ్. సహాయ కార్యదర్శులు టీ. తేజా. ఎస్కే హర్షద్. ఎస్.కె గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# దృశ్య రూపం ద్వారా అభయ రక్షక దళ మహిళా సభ్యుల సేవలు

**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై అభయ వాహనం ద్వారా ప్రచార కార్యక్రమాన్ని ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు, మహిళా ఎస్సై కాంతి ప్రియ సిబ్బందితో పాత బస్టాండ్ పరిసర ప్రాంతాలలో ప్రజలకు దృశ్య రూపం ద్వారా అభయ వాహనంలో వీడియో రూపంలో ప్రజలకు బాలికల రక్షణ కొరకు మహిళలు వృద్ధుల రక్షణ కొరకు ప్రత్యేకముగా జిల్లా ఎస్పీ ఏర్పాటు చేసిన అభయ రక్షక దళ మహిళా సభ్యులు. ప్రజలకు అందిస్తున్న సేవలను గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ అభయ వాహనం ద్వారా ప్రజలకు సైబర్ నేరాలు ఏ విధముగా జరుగుతున్నాయి జాబు ఫ్రాడ్స్ గురించి లోన్ ఫ్రాడ్స్ నుంచి, ఏపీకే యాప్ల ద్వారా జరిగే అనర్థాలను గురించి, ప్రజలకు అత్యవసర సమయాలలో పోలీసు వారి సహాయలు కొరకు ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ డయల్ 112 కు ఆపద సమయంలో ఉన్నటువంటి వారు సమాచారం అందించిన వెంటనే పది నిమిషాల కాలవ్యవధిలో బాధితులకు సహాయం ఏ విధంగా అందిస్తారనే విషయాలపైన, బాల్య వివాహాలు వలన జరిగే అనర్థాలను



గురించి ప్రజలకు అర్థమయ్యే రీతిలో ఈ ప్రచార వాహనం ద్వారా ప్రజలకు అందిస్తూన్నారు_ ప్రజలు ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వారు వెంటనే 1930 కి సమాచారం అందించిన యెడల వెంటనే సహాయాల అందుతాయి అని సమాచారాన్ని ఈ అభయ వాహనం ద్వారా ప్రజలకు అవగాహనను కల్పించారు.

# కరాటంకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన రెడ్డి అప్పలనాయుడు



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** ఏజెన్సీ టైగర్,మాజీ డి.సి.సి.బి.ఐ చైర్మన్,పెద్దలు కరాటం రాంబాబు పుట్టినరోజు శుభసందర్భంగా శుక్రవారం జంగారెడ్డి గూడెంలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభా కాంక్షలు తెలియచేసిన ఏపీఎస్ ఆర్టీసీ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడు. ఈకార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగిసిన పీసా ఎన్నికలు



**కుక్కునూర్‌మేజర్‌న్యూస్ :** ఏజెన్సీలో గిరిజనుల కోసం పీసా ఎన్నికలు నిర్వహించాలని జిల్లా అధికారులు ఇచ్చిన ఆదేశాలు ప్రకారం మండలంలో 27 గ్రామల్లో పిసా ఎన్నికలు నిర్వహించడం జరిగిందని అందులో సుమారు 13 గ్రామ ల్లో వివిద కారణాలు వల్ల ఎన్నికలు వాయిదా పడ్డాయని వాటిని మరల ఐటీడీ ఏఅధికారుల ఆదేశాలు ప్రకారం నిర్వహించడం జరుగుతుందని మండల స్పెషల్ ఆఫీసర్ బుచ్చిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నరసింహారావు ఏఈ వి రస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సంతోషాల మధ్య సంక్రాంతి వేడుకలు జరుపుకోవాలి




**భీమడోలు,మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండగను సాంప్రదాయ రీతిలో ఆటపాటలు, సంతోషాల మధ్య నిర్వహించుకోవాలని తహసిల్దార్ బి.రమాదేవి కోరారు.పొలసానిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సంక్రాంతి పురస్కరించుకొని కోడి పందాలు , జూదం, అసాంఘిక కార్యక్రమాల నిర్వహణపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి సర్పంచ్ షేక్ రహీమా బేగం హసేన అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న భీమడోలు తహసిల్దార్ సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు, జూదం, ఇతర అసాంఘిక కార్యక్రమాలను నిర్వహించరాదని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ మాట్లాడుతూ, సాంప్రదాయ రీతిలో, బంధుమిత్రుల సమక్షంలో ఆనందోత్సవాల మధ్య సంక్రాంతి పండుగ కార్యక్రమాలను నిర్వహించుకోవడం సంక్రాంతి సంస్కృతిని తెలియజేస్తుందన్నారు. చట్ట విరుద్ధంగా ప్రవర్తిస్తే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. అనంతరం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ పురవీధుల్లో కోడిపందాల నిషేధంపై ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు నాగేంద్ర స్వామి గుడి సెంటర్లో మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖుల ప్రసంగించారు.

# గుర్తింపు కార్డులున్న కౌలు రైతులకు హామీలేని పంట రుణాలివ్వాలి

**కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య**




**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లాలో గుర్తింపు కార్డులు పొందిన కౌలు రైతులకు హామీలేని రుణాలు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఏలూరు జిల్లా వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ఏలూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈధర్నాలు పాల్గొన్న జమలయ్య మాట్లాడుతూ జిల్లాలో 70 నుండి 80 శాతం మంది కౌలురైతులే పంటలు పండిస్తున్నారన్నారు. ప్రస్తుతం ఏలూరు జిల్లాలో ముసునూరు మండలం వలసపల్లి గ్రామంలో 70 మంది కౌలురైతులు గుర్తింపు కార్డులు కలిగి ఉన్నారని,స్థానిక బ్యాంక్ లో అధికారులను కలిస్తే ఇద్దరుకిస్తామని రకరకాల ఆంక్షలు పెడుతున్నారని విమర్శించారు. చింతలపూడి మండలం రేచర్ల, మల్లయ్యగూడెం గ్రామానికి సంబంధించిన కౌలు రైతులు కూడా పంట రుణాలు ఇవ్వాలని స్థానిక బ్యాంక్ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన కనీస స్పందన లేదన్నారు. వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జోక్యం చేసుకొని కౌలు గుర్తింపు కార్డులు పొందిన వారికి తనఖా రహిత పంట రుణాలు మంజూరు చేసే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. రబీలోలోనైనా పంటల వేసిన కౌలు రైతులను గుర్తించి గ్రామాల వారిగా లిస్టు తయారుచేసి బ్యాంక్ అధికారులతో మాట్లాడి రుణాలు మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం వ్యవసాయ శాఖ జెడికి వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాలో రైతు సంఘం జిల్లా నాయకులు, సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి రాయంకుల లక్ష్మణరావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొంత కృష్ణ, రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు మధు,కృష్ణ, చెంగల వెంకటేశ్వరరావు,కొక్కిరపాటి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# వృత్తిదారులకు ఉప ప్రణాళికను ఏర్పాటు చేయాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** వృత్తుల రక్షణ. వృత్తిదారుల సంక్షేమం. సామాజిక భద్రత కోసం వృత్తిదారులకు ఉప ప్రణాళికను ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ పిచ్చుక ఆదిశేషు తెలిపారు శుక్రవారం ఉదయం స్థానిక ఆర్ఆర్ పేటలోని సుందరయ్య గ్రంథాలయంలో ముందుగా ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ను బిసి జేఏసీ నాయకులు ఉక్కుసూరి గోపాలకృష్ణ సభ్యుల కరతాల ధనుల మధ్య ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆదిశేషు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే నయా ఉదారవాద పార్టిక విధానాలు ప్రపంచీకరణ నేపథ్యంలో వృత్తులు దెబ్బతింటున్నాయని వృత్తిదారులు ఉపాధి కోల్పోయి వీధిన పడవలసి వస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వృత్తిదారులకు జనాభా ప్రాతిపదికన వృత్తుల వారీగా నిధులు కేటాయించా లని ఆదిశేషు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుందరయ్య గ్రంథాలయం నిర్వాహకులు కంది విశ్వనాథం కుల వ్యవస్థ వ్యతిరేక పోరాట సంఘం జిల్లా నాయకులు ఎం ఇసాక్ వృత్తి సంఘాల నాయకులు గనిగంటి కోటేశ్వరరావు గౌడు రంగబాబు.బలరాం తదితరులు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పరిశీలించిన వైద్యులు



**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లాలో ఎన్.టీ.ఆర్ భరోసా ఫించన్‌లులో భాగంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గుంటూరు,విజయవాడ, ఒంగోలు నుండి ప్రభుత్వ డాక్టర్ లుతో వెరిఫికేషన్ ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమం లో బాగంగా జిల్లాలోని ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్‌లోని 90 మంది ఫించన్ దారులు ఇళ్లకు వెళ్లి వారి అర్హతను పరిశీలించి ప్రభుత్వం నకు నివేదిక ఇవ్వబడును. ఈరోజు 3టీంలు ఏలూరులోని తంగెళ్ళ మూడి, శనివారపుపేట,మోతేవారి తోట, నూకాలమ్మ గుడి ఏరియా లలో పెన్షన్ పునః పరిశీలన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంను డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ డా.ఆర్.విజయరాజు డి.సి.హెచ్.ఎస్ పాల్ సతీష్ మున్సిపల్ కమిషనర్ భానుప్రకాష్ పర్యవేక్షించారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు



**ఏలూరు,మేజర్ న్యూస్:** రానున్న సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీచైతన్య పాఠశాల, శాంతినగర్ నందు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.శివకుమారి తెలిపారు. ఈసందర్భంగా ఆమెమాట్లాడుతూ అన్నదాతలకు పంటలు చేతికి వచ్చిన వేళ రైతు కుటుంబాలలో సంతోషాల వెల్లువ, తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు ఈ సంక్రాంతి నెలవు అని అన్నారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎస్ .వెంకట స్వామి (అసిస్టెంట్ ప్రొఫెసర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్) విభాగం,(శ్రీ రామచంద్ర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ) మాట్లాడుతూ విద్యార్థి దశలోనే కష్టపడి, విలువలతో కూడిన విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించే గొప్ప ఆసక్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. మరో ముఖ్య అతిథి డా.ఎస్.నాగపద్మ మేనేజ్మెంట్ స్టడీస్ విభాగఅధిపతి, రామచంద్ర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ మాట్లాడుతూ బాల్యం జీవితంలో ఒక అమూల్య ఘట్టం అని, ఆజన్మాంతం గుర్తుండిపోయేలా సంతోషంగా గడుపుతూనే ఉత్తమ భవిష్యత్తు నిర్మాణాన్ని చేపట్టి,దేశప్రగతికి తోడ్పడాలని అన్నారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏ.జి ఎం సుంకర పార్థసారథి, రీజనల్ ఇంచార్జ్ సిహెచ్ ఉదయభాస్కర్, ఎక్కడ మీకు కోఆర్డినేటర్ సిహెచ్ వెంకటేశ్వరరావు,తల్లిదండ్రులకు విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారుల సంక్రాంతి ముగ్గులు,సాంస్కృతిక హేళ, గాలిపటాలు, బొమ్మల కొలువు, పొంగళ్ళు అద్భుతం అలరించాయి. సభలో జోనల్ ఎకడమిక్ డీన్ జె.సంజీవ్ కుమార్, ప్రైమరీ ఇంచార్జ్ నరీనా, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ షబానా, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ జోసెఫ్ జనరల్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు





**పెదవేగి, మేజర్‌న్యూస్ :** దుగ్గిరాల సెయింట్ జోసఫ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు గురువారం ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ , సెక్రెటరీ జి మోజెస్ సహకారంతో ప్రిన్సిపాల్ ఎన్ శ్లీవరాజు ఆధ్వర్యంలో సెయింట్ జోసెఫ్ దంత కళాశాల, నర్సింగ్ కళాశాల సంయుక్తంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.దంత కళాశాల డిపార్ట్మెంట్ హెచ్ఓడి డాక్టర్ ప్రసాద్ సారథ్యంలో నిర్వహించారు.కళాశాలలో భోగిమంటలు, హరిదాసు కీర్తనలు ,గంగిరెద్ద విన్యాసాలు ఆశీర్వాదాలు, ముగ్గుల పోటీలు నిర్వహించిబహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమం లో కళాశాల అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ ఫెలిక్స్,నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ పిజాకబ్ మరియు దంత కళాశాల నర్సింగ్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్లు ,ఆరోగ్య ధృవ పత్రాలు పరిశీలన





**ఇరగవరం మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఆదేశానుసారం మండలంలో పెన్షన్లు అర్హతలు, ఆరోగ్య ధ్రువపత్రాలు పరిశీలన కార్యక్రమం నిర్వహించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ. శ్రీనివాస్ చెప్పారు. శుక్రవారం మండలంలో పేకేరు, ఏలేటిపాడు, రాపాక, ఓగిడి, ఐనపర్రు, కాకిలేరు, కంతేరు, కత్తవపాడు గ్రామాల్లో జాతీయ పెన్షన్ తనిఖీ విభాగాధిపతులు డాక్టర్ జాన్ హరిషణ్, జిల్లా తనిఖీ అధికారి డాక్టర్ సుస్మా, డాక్టర్ క్రాంతిరెడ్డి తనిఖీలు నిర్వహించినట్లు చెప్పారు. గ్రామాల్లో మంచానికి పరిమితమైన వారినిపరిశీలించి తనిఖీ నివేదికలు రూపొందినట్లు చెప్పారు. తనిఖీలు పారదర్శకంగా జరుగుతాయని ఎటువంటి అపోహలకు తవివ్వకుండా జరుగుతాయన్నారు. అనర్హులకు ఎవరు సపోర్ట్ చేయొద్దని కోరారు.

# నగర ప్రజలు సిరిసంపదలతో, ఆయురారోగ్యాలతో ఉండాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** నగర ప్రజలందరు నూతన సంవత్సరంలో సిరి సంపదలతో, ఆయురా రోగ్యాలతో ఉన్నత స్థానాలకు ఎదగాలని భగవంతుని ప్రార్థించామని ఏలూరు నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా నగర పాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్-ఎస్ఎంఆర్ పెదబాబు కుటుంబ సభ్యులతో కలసి ఉత్తర ద్వారా దర్శనంలో ఉన్న ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని,స్థానిక రామకోటి సమీపంలో ఉన్న శ్రీ జనార్ధన స్వామి వారిని,పవర్ పేట వాసు దేవాలయంలో ఉన శ్రీదేవి భూదేవిసమేతశ్రీ వాసుదేవాస్వామి వారిని దర్శించుకున్నరు. తిరుమలలో స్వామివారి దర్శనం అనంతరం అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు,జనార్ధన స్వామి ఆలయం,వాసు దేవాలయంలో ఈవో నాగబాబు, ఎం రామాంజనేయులు అర్చకులు విజయ్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి మేయర్ నూర్జహాన్- ఎస్ఎంఆర్ పెదబాబుదంపతులను సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# పేదవాడి సొంత ఇంటి కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టాలి






## – సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్

**ఏలూరు,మేజర్‌న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఏరియా సమితి ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఇంటి స్థలాలను పెంచి తక్షణమే అందజేయాలని తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. పోరాడతాం పేదవారి సొంత ఇంటి కోసం,ఇవ్వాలి పట్టణ ప్రాంతాల్లో పేదలకు 2సెంట్లు ఇళ్ల స్థలం,ఇవ్వాలి గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు 3 సెంట్లు ఇళ్ల స్థలం, అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం 35 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇస్తున్నామని చెప్పి సెంటు స్థలంలో చాలీచాలని ఇంటి స్థలాన్ని కేటాయించారని విమర్శించారు. సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ సిపిఐ పార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీని అమలు చేయించడం కోసం 2024 నవంబర్ ఒకటవ తేదీ నుండి 18 వ తేదీ వరకు ఇళ్ల స్థలాల లబ్ధిదారుల వద్ద నుండి అర్జీలు సేకరించి గ్రామ వార్డు సచివాలయాల్లో అందించామని రెండవ దశలో మండల తహసిల్దార్ కార్యాలయాలు వద్ద ధర్నా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు.

అనంతరం డిప్యూటీ తహసిల్దార్‌కి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్,జిల్లా కార్యవర్గ సభ్యులు కొండేటి బేబి, పుప్పాల కన్నబాబు జిల్లా సమితి సభ్యులు మావూరి విజయ,నాగం అచ్యుత్, ఏరియా కౌన్సిల్ సభ్యులు కొల్లూరి సుధా రాణి,బాలపు కృష్ణ ప్రసాద్, ఉప్పులూరి లక్ష్మి, భవాని, గొర్లి స్వాతి, శాయన అభిలాష్ కుమార్,బి శ్రీదేవి, పెచ్చెట్టి నూకరాజు, జి. నాగేశ్వర రావు, జి.బుజ్జి, ఆర్.రాజేష్, ఎస్.శ్రీను, కంఠపు రెడ్డి ఈశ్వర్, పడాల రాము, తదితరులు పాల్గొన్నారు.

# కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** కృష్ణ డెల్టా పరిధిలో ధాన్యం కొను గోలు లక్ష్యాలు పూర్తయ్యాయనే పేరుతో రైతులు, కౌలు రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయకపోవడం ఏమిటని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ ప్రశ్నిం చారు. శుక్రవారం ఏలూరు అన్నే భవనంలో ధాన్యం కొనుగోలు సమస్యలపై అయన మాట్లా డారు. కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కోరారు. కృష్ణా డెల్టా పెదపాడు, ఏలూరు, దెందులూరు మండలాల పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు,మిల్లులకు ఇచ్చిన టార్గెట్స్ పూర్తి అయ్యాయనే పేరుతో రైతుల నుండి ధాన్యం సేకరించిక పోవడం తగదన్నారు. ప్రతి గింజా కొనుగోలు చేస్తామని చెప్పి కల్లాల్లోని ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా అన్నదాతలను ఇబ్బందులు గురించి చేయడం దారుణమని విమర్శించారు. కొనుగోలు లక్ష్యాలను వెంటనే పెంచి రైతులు,కౌలు రైతుల నుండి ధాన్యం వెంటనే సేకరించాలని డిమాండ్ చేశారు. నాణ్యమైన గోనెసంచులు అందించాలన్నారు.

# భీమడోలు జాబ్ మేళాలో 18 మంది కొలువులకు ఎంపిక

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్, జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త అధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కళాశాల, భీమడోలు, ఏలూరు జిల్లా నందు శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళా కు 45 మంది యువత హాజరు అయి 18 మంది వివిధ కొలువులకు ఎంపిక చేసినట్లు ఏలూరు జిల్లా నైపుణ్యాభివృది సంస్థ అధికారి ఎన్. జితేంద్ర బాబు, తెలియజేశారు.

ఈ జాబ్ మేళాలో ముత్తూట్ ఫైనాన్స్, ఎ.యు స్మాల్ ఫైనాన్షియల్ బ్యాంక్ కంపెనీల ప్రతి నిధులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.రవి కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రాము, కోఆర్డినేటర్ సురేష్ బాబు పాల్గొన్నారు.

# భోగి మంటలతో సంక్రాంతి వేడుకలను ప్రారంభం





**కైకలూరు,మేజర్ న్యూస్,** సూర్యుడు మరకరాసిలోకి ప్రవేశించే కాలంలో సంక్రాంతి పండుగ ప్రారంభం అవుతుందని ఉత్తర రామాయణంలోనికి ప్రవేశించే శుభ పరిణామం సంక్రాంతి పండుగ అని జాగృతి పాఠశాల ప్రిన్సిపాల్ పానేం జయ కిషోర్ బాబు తెలియజేశారు. శుక్రవారం జాగృతి పాఠశాలలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి ఈ సంబరాలకు ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు, తెలుగుదేశం పార్టీ నాయకులు పెనుమత్స త్రినాథ్ రాజు, వీరబత్తిన సుధా, పూల రామచంద్రరావు (రాజి) కే యు ఎం నాయుడు, జక్కుల విజయకుమార్, బిజెపి నాయకులు వీర శివాజీ పాల్గొన్నారు. ముందుగా భోగిమంటలతో సంక్రాంతి వేడుకలను ప్రారంభించారు ఈ వేడుకలో విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణలో గోదాదేవి హరిదాసు వేషధారణలో అలరించారు. చిన్నారులకు భోగి పళ్ళు పోశారు. గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా వరి నాట్లు, పూరి గుడిసెలు, ధాన్యం బస్తాలు, ఎద్దుల బండ్లు కోడిపుంజులు వివిధ రకాల పిండి వంటలను ముఖ్య అతిథులు తిలకించిన అనంతరం చిన్నారులచే ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలను గంగిరెద్దులు విన్యాసాలు కోలాట ప్రదర్శనతో సంబరాలు అత్యద్భుతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జూదాలకు ప్రజలు దూరంగా ఉండాలి



**నిడమర్రు,మేజర్ న్యూస్:** రానున్న సంక్రాంతి నేపథ్యంలో పచ్చని పల్లె సీమలలో అసాంఘిక కార్యకలాపాలకు పూనుకుంటున్నటు వంటి అసాంఘిక శక్తుల పట్ల కఠినమైనటు వంటి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివకిషోర్ ఆదేశాలపై నిడ మర్రు ఇన్స్పెక్టర్ ఎం.సుభాష్,ఎస్ఐ వారి సిబ్బందితో మండల ంలో ఏర్పాటు చేసిన బరులను స్వయంగా ఇన్స్పెక్టర్ ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ఎం సుభాష్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ నేపథ్యంలో ప్రజలు వారి వారి కుటుంబ సభ్యులతో పండగలను ఆహ్లాదంగా నిర్వహించు కోవాలని, జూదాలకు ప్రజలు దూరంగా ఉండాలని,పండగ నాలుగు రోజుల్లో పోలీసు వారి అనుమతులు ఉన్నాయని పేకాటలో కోడిపందాలు నిర్వహించి వారి పట్ల జాగ్రత్తలు వహించాలని, పేకాట కోడిపందాలు నిర్వహణ కొరకు ఎటువంటి వారికి కూడా పోలీసు వారు అనుమతులు మంజూరు చేయరని కోడిపందాలు గానీ పేకాట లు గాని నిర్వహించిన పాల్గొన్న చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ హెచ్చరించారు.

# నాటు సారా స్వాధీనం : ఇద్దరి అరెస్టు



**చింతలపూడి,మేజర్ న్యూస్:** ప్రోహిబిషన్ ,ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ ,ఏలూరు, శ్రీలత ,డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ ,ఎక్సైజ్ ఆఫీసర్ ఆదేశాలు ప్రకారం చింతలపూడి ప్రొహిబిషన్ ,ఎక్సైజ్ స్టేషన్ పరిదిలో గల చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం గ్రామం, ఊరు శివారు లో నాటు సారాయి స్థావరాల పై దాడులు నిర్వహించారు. వాహన తనిఖీలు చేయుచుండగా చింతలపూడి గ్రామంనకు చెందిన షేక్ ఆదం, కొత్తా అప్పారావు అను ఇద్దరు వ్యక్తులు హీరో ప్యాషన్ ప్రో మోటార్ సైకిల్ వాహనము పై 20 లీటర్ల నాటు సారాని స్వాధీన పరుచుకొని, ఆ ఇరువురు ను అదుపులో తీసుకున్నామన్నారు. కామవరపుకోట మండలంలో పాత నాటు సారాయి కేసులో నిందితులు అయిన 6 ఆరుగురుని మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ చింతలపూడి , కామవరపుకోట వారి ఎదుట హాజరు పరచి బైండ్ ఓవర్ నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడులలో స్థానిక ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్. నరసింహారావు , అబ్దుల్ ఖలీల్,సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సి.ఐ పి.అశోక్ తెలిపారు.

# నేడు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పర్యటన వివరాలు



**ఏలూరు,మేజర్ న్యూస్:** భీమడోలులో నిర్వహి స్తున్న మెడికల్ హెల్త్ క్యాంపు ప్రారంభోత్సవ కార్యక్ర మంలో శనివారం ఉద యం 11 గంటలకు స్థానిక ఎమ్మె ల్యే పి.ధర్మరాజు, జిల్లా టీడీపీ పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులుతో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొంటారు. మధ్యాహ్నం 3:30 కి ఏలూరు రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న పనులను స్థానిక ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, ఏలూరు మేయర్ నూర్జహాన్‌తో కలిసి ఎం పి పరిశీలించనున్నారు.